www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 6 ఫిబ్రవరి 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



సెక్షన్ 106ను విరమించుకోవాలి : సిఐటియు

ప్రజాశక్తి-ముత్తుకూరు : డ్రైవర్ల మెడకు ఉరితాడుగా మారుతున్న భారతీయ న్యాయ సమ్మేత క్రిమినల్ చట్టంలోని సెక్షన్ 106ను విరమించుకోవాలని కోరుతూ సిఐటియు జిల్లా కార్యదర్శి గోగుల శ్రీనివాసులు డిమాండ్ చేశారు. మండలంలోని పంటపాళెం పామాయిల్ ఫ్యాక్టరీ లారీ యార్డు దగ్గర సోమవారం ప్రచారం చేశారు. ఈసందర్భంగా ఆయన డ్రైవర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ నెల 16వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు గడ్డం అంకయ్య, లారీ డ్రైవర్లు, స్థానిక యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా కార్యదర్శి గోగుల శ్రీనివాసులు

కాకాణికి ముందుంది అసలు సినిమా..

కోర్టు కేసు విషయంలో న్యాయ స్థానం చూస్తుంది.. - సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

ప్రజాశక్తి- నెల్లూరు ప్రతినిధి : మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి కోర్టు కేసు విషయంలో సిబిఐ ఛార్జ్‌షీట్ చూసి మురిసిపోయి, సంబరాలు చేసు కుంటారని, అసలు కథ ముందుందని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం వేదాయ పాళెంలోని ఆయన కార్యాల యంలో మీడియాతో మాట్లాడారు. కోర్టు కేసులో కుక్క గెలిచిందన్నారు. ఆనాటి ఎస్‌పి విజయారావు ఏం చెప్పారో ఈ రోజు సిబిఐ కూడా అదే చెప్పిందన్నారు. పాత ఇనుము కోసం ఇద్దరు దొంగలు కోర్టు ఆవరణలోకి వెళితే కుక్క అరిచిందని, . 17 కోర్టులున్న సముదా యంలో కాకాణి కేసుకు సంబంధించిన ఫైళ్లు ఉన్న కోర్టులోకే దొంగలు వెళ్లేలా కుక్క మరోసారి మొరిగిందన్నారు. . దొంగలను ఆ కోర్టు మిద్దె ఎక్కేలా చేసింది కూడా కుక్కేనని, ఆ కోర్టు భవనంలో 11 అల్మారాలు ఉండగా కాకాణి కేసు ఫైళ్ల ఉన్న అల్మారాను పగలగొట్టే వరకూ కుక్క మొరుగూతూనే ఉందన్నారు. . కాకాణి గోవర్ధన్ రెడ్డి కేసుకు సంబంధించిన ఆధారాలైన ల్యాప్ టాప్, మొబైల్ ఫోన్ తీసుకునే వరకు కుక్క అరుస్తూనే ఉంద న్నారు. . ఈ ఘటన అంతటికి కుక్క అరవడమే కారణ మని అప్పటి ఎస్‌పి విజయరావు సెలవిచ్చారన్నారు. కోర్టు ఆవరణలో 15 వేల కేసులకు సంబంధించిన ఫైళ్లు ఉంటే వారికి ఒక్క కాకాణి కేసుకు సంబంధించిన ఆధా రాలున్న ఫైలు మాత్రమే దొరికిందా అని అడిగారు. ఫ్లాట్ ఫారంపై బతికే చిల్లర దొంగలు ల్యాప్ టాప్, మొబైల్ లోని డేటాను కూడా కుక్క డైరెక్షన్ లోనే తొలగించారా అని ప్రశ్నించారు. ఇప్పటికి సీబీఐ ఛార్జిషీటు మాత్రమే ఫైలు చేసిందని, . కోర్టు అనుమతించి కేసు క్లోజ్ చేయొచ్చు. లేదా మళ్లీ రివ్యూ చేసి పునర్విచారణకు ఆదేశించే అవకాశమూ ఉందన్నారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి భుజాలెగరేసుకుంటూ టపాసులు కాల్చుకుని సంబరాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కేసు విషయం ఇంతటితో కాలేదని, అసలు కేసులు ముందున్నాయన్నారు. తప్పించుకోడానికి ఏ మాత్రమూ అవకాశం లేదన్నారు. కాకాణి 8 కేసులు, జగన్ మోహన్ రెడ్డి 31 కేసులు ఎదుర్కొంటూ నిజాయతీపరుడైన మా నాయకుడు చంద్రబాబు నాయుడి గురించి అవా కులు, చవాకులు పేలుతారా అని అన్నారు. తాను పెట్టిన కేసుల్లో కాకాణి గోవర్ధన్ రెడ్డిని భగవంతుడు కూడా కాపాడలేడన్నారు. ప్రతి కేసులోనూ ఎవరో ఒకరిని బలి చేయడం కాకాణికి అల వాటుగా మారిపోయింది అంతి మంగా అన్ని విషయాలను కోర్టులు తేలుస్తా యన్నారు.

మాట్లాడుతున్న 'సోమిరెడ్డి

'నల్లపరెడ్డి'కి మరో గుర్తింపు..!

బుచ్చి వాటర్ స్కీమ్‌కు పేరు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

మాజీ మంత్రి, ఎంఎల్‌ఎ సీనియర్ రాజకీయవేత్త నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డికి మరో గుర్తింపు లభించింది. ఇటీవల పెన్నా బ్యారేజ్‌కు ఆయన పేరును పెట్టారు. తాజాగా సంగం బ్యారేజ్ నుంచి బుచ్చిరెడ్డిపాళెం వరకు రూ.85 కోట్లతో తాగునీటి స్కీమ్ పనులు సాగుతున్నాయి. 14 కిలో మీటర్ల పైప్‌లైన్ నిర్మాణం చేసి, బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయతీలోని సుమారు 10వేల నీటి కనెక్షన్ ద్వార నీటిని అందివ్వనున్నారు. పక్కనే పెన్నా ఉన్నా ఇప్పటి వరకు తాగునీటి సమస్యలను బుచ్చిరెడ్డిపాళెం ప్రజలు ఎదుర్కొం టున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ స్కీమ్‌కు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతోపాటు, నిధులు మంజూరు చేశారు. ఈ వాటర్ స్కీమ్‌కు సీనియర్ రాజకీయవేత్త నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి పేరు పెట్టాలని ఇటీవల బుచ్చిరెడ్డిపాళెం కౌన్సిల్ తీర్మానం చేసి పంపింది. ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వై. శ్రీలక్ష్మీ సోమవారం జిఒ ఎంఎస్ నెం ఆర్‌టి నెంబర్ 133 విడుదల చేసింది. ప్రభుత్వ నిర్ణయం పట్ల కోవూరు ఎంఎల్‌ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. త్వరలో ప్రాజెక్టు పూర్తి చేసి, బుచ్చిరెడ్డిపాళెం ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తీర్చుతామని తెలిపారు.



ప్రభుత్వం విడుదల చేసిన జిఒ నెం 133

కాంట్రాక్టు కార్మికులందరినీ

విద్యుత్ సంస్థలో విలీనం చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు : విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరినీ సంస్థలో విలీనం చేయాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం 'స్పందన'లో కలెక్టర్‌ను యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో కాంట్రాక్టు ఉద్యోగులు కలిసి తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేయాలని వినతిపత్రం అందజేశారు. అనంతరం మీడియాతో యూనియన్ నాయకులు మాట్లాడు తూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల, కాంట్రాక్టు వర్కర్స్ ప్రధాన సమస్యలు అయిన కార్మికులను అందరిని సంస్థలో విలీనం చేసుకొని రెగ్యులర్ చేయాలని కోరారు. సంస్థలో వాచ్ మెన్స్ గా చేస్తూ షిఫ్ట్ ఆపరేటర్ అయిన నూతనంగా చేరిన షిఫ్ట్ ఆపరేటర్లు కు పాత అపరేటర్లతో సమానంగా వేతనాలు చెలించాలి, మీటర్ రీడర్స్ కు కనీస వేతనం అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని ,పిసురేటు కార్మికులు అయిన బిల్ కలెక్షన్ ఏజంట్లకు, ఎస్‌పిఎం కార్మికులకు,స్టార్ హమాలిస్ కు కనీస వేతనం అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఈ నెల 8 వ తేదీన విద్యుత్ భవన్ వద్ద జరిగే నిరసన ధర్నా కార్యక్రమాలకు ప్రతి కార్మికుడు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.యుఈఈయు జిల్లా కోశాధికారి పెంచాల ప్రసాద్, నగర అధ్యక్షులు హరినారాయన, జిల్లా నాయకులు లక్ష్మీ పతి,నజీర్,కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొజ్జ సుమన్, నగర డివిజన్ ప్రధాన కార్యదర్శి ఆరిఫ్,జెన్ కో ప్రధాన కార్యదర్శి భాస్కర్,జిల్లా నేతలు సునీల్,భాస్కర్ ఉన్నారు.

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

విపిఆర్‌కు అరుదైన గౌరవం..!

రాజ్యసభ చైర్మన్ స్థానంలో సభ నిర్వహణ

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి అరుదైన గౌరవం దక్కించుకున్నారు. రాజ్యసభ ఛైర్మన్ స్థానంలో కూర్చొని, ప్యానెల్ వైస్ ఛైర్మన్‌గా సభను నడిపించారు. సోమవారం మధ్యాహ్న భోజన విరామం అనంతరం పార్లమెంట్‌లో రాజ్యసభ ప్యానెల్ వైస్ ఛైర్మన్ హోదాలో.. ఉపరాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌కర్ స్థానంలో కూర్చొని సభను సజావుగా నడిపించారు. 2018, ఏప్రిల్‌లో రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన వేమిరెడ్డి ప్రభాకరెడ్డి పదవీ కాలం ఈ ఏడాది ఏప్రిల్‌తో ముగియనుంది. ఈ సందర్భంగా రాజ్యసభ్యులుగా ఆయన అందించిన విశేష సేవలకు గుర్తుగా రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌కర్ ప్యానెల్ వైస్ ఛైర్మన్‌గా ఇటీవల ఎంపిక చేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఈ రోజు ఆయన ఛైర్మన్ స్థానంలో ఆసీనులై సభను నడిపించారు.



రాజ్యసభను నడిపిస్తోన్న ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

10 పోలింగ్ కేంద్రాలు మార్పు : కలెక్టర్

నెల్లూరు :ఓటర్ల సౌకర్యార్థం జిల్లాలోని 10 పోలీస్ కేంద్రాలను మార్పు చేసేందుకు చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ ఎం.హరి నారాయణన్ తెలిపారు. సోమవారం కలెక్టర్ తన ఛాంబరులో రాజకీయ పార్టీల ప్రతి నిధులతో సమావేశం నిర్వహించారు.కలెక్టర్ హరి నారాయణన్ మాట్లాడుతూ శిధిలమైన భవనాల్లో ఉన్న ఆత్మకూరు నియోజకవర్గంలో రెండు పోలింగ్ కేంద్రాలు, కోవూరు నియోజ కవర్గంలో ఒక పోలింగ్ కేంద్రం, నెల్లూరు రూరల్లో రెండు పోలింగ్ కేంద్రాలు, సర్వేపల్లిలో 3 పోలింగ్ కేంద్రాలు, ఉదయగిరి నియోజ కవర్గంలో రెండు పోలింగ్ కేంద్రాలు మొత్తం 10 పోలింగ్ స్టేషన్లను గుర్తించి అన్ని వసతులు గల సమీపంలోని ప్రభుత్వ భవనాల్లోకి మార్పు చేసేందుకు ప్రతిపాదించినట్లు చెప్పారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ అంగీకారం తెలిపారు. డిఆర్‌ఓ లవన్న, ట్రైనీ కలెక్టర్ సంజన సింహ, వైసిపి నుండి వై మురళీధర్ రెడ్డి, సురేంద్రబాబు టిడిపి నుంచి ఎస్కే రసూల్, జలదంకి సుధాకర్, శివకుమార్ బిజెపి నుంచి బి శ్రీనివాసులు, కాంగ్రెస్ నుంచి ఎ బాల సుధాకర్, బిఎస్‌పి నుంచి శ్రీరామ్ పాల్గొన్నారు.

రాజకీయ పార్టీల ప్రతినిధులనుద్దేశించి మాట్లాడుతున్న కలెక్టర్

పోర్టు అధికారుల వైఖరిని నిరసిస్తూ

మత్స్యకారుల బైటాయింపు

ప్రజాశక్తి-గుడ్లూరు : మండలంలోని కర్లపాలెం గ్రామానికి చెందిన వందలాదిమంది మత్స్యకారులు రామాయపట్నం పోర్టు అధికారులపై సోమవారం ధ్వజమెత్తారు. కర్లపాలానికి చెందిన వందలాదిమంది మత్స్యకారులు మొండి వారి పాలెం దగ్గర నిర్మిస్తున్న పోర్టు సమీపంలో టెంట్లు వేసి బైఠాయించారు. పోర్టు నిర్మాణ పనులను పరిశీలించేందుకు వచ్చిన అధికారులను అడ్డుకున్నారు. దీంతో ఇరు వర్గాల మధ్య వాదోపవాదాలు జరిగాయి. పోర్టు నిర్మాణానికి అవసరమైన భూములను స్వాధీనం చేసుకున్న పోర్టు అధికారులు కర్లపాలెం గ్రామ మత్స్యకారులకి ఇళ్ల స్థలాలు కేటాయించక పోగా, పరిహారం ఇంత వరకు చెల్లించలేదని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేశారు. భూములు కోల్పోయిన వారికి పరిహారం చెల్లించలేదని, ఈ దశలో ఇల్లు ఎలా ఖాళీ చేసి వెళ్లిపోవాలని అధికారులను సూటిగా ప్రశ్నించారు. సమస్య పరిష్కారం అయ్యేవరకు పోర్టు నిర్మాణ పనులు ముందుకు సాగనివ్వమని తేల్చి చెప్పారు. దీనిపై అధికారులు ఉన్నతాధికారులతో చర్చించి సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చినా మత్స్యకారులు ఒప్పుకోకపోవడంతో సమస్య జఠిలంగా మారిందని చెబుతున్నారు.

కాపునాడు నూతన కమిటీ ఎన్నిక

నెల్లూరు : కాపునాడు నూతన జిల్లా కమిటీని జిల్లా అధ్యక్షులు సంపతి హనుమంతరావు ప్రకటించారు. నగరంలోని స్థానిక చేపల మార్కెట్ ప్రాంతంలో ఉన్న నూతన ప్రెస్ క్లబ్ నందు సోమవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు సంపతి హనుమంతరావు మాట్లాడుతూ కాపునాడు జాతీయ అధ్యక్షులు గాళ్ల సుబ్రమణ్యం ఆదేశాల మేరకు జిల్లా కాపునాడు జిల్లా కమిటీ ఎన్నిక గురించి తెలిపారు. కాపునాడు జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉమ్మడిశెట్టి కొండలరావు,యువకాపునాడు అధ్యక్షులుగా పసుపులేటి సందీప్, నెల్లూరు రూరల్ అధ్యక్షులుగా అలహరి విజయ్ కుమార్, నెల్లూరు సిటి అధ్యక్షులుగా ఆకుల హనుమంతరావు,నెల్లూరు సిటీ ప్రధాన కార్యదర్శిగా పసుపులేటి మల్లికార్జున రావు, యువకాపునాడు ప్రధాన కార్యదర్శిగా అక్కిశెట్టి శ్రీధర్, జిల్లా మహిళా అధ్యక్షురాలుగా బివి లక్ష్మి, నెల్లూరు సిటి మహిళా అధ్యక్షురాలుగా గంగోడు సుశీలమ్మ, సిటీ మహిళా కార్యదర్శిగా బొమ్మిశెట్టి రాజమ్మ, తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. త్వరలో జిల్లా కాపు, బలిజ, తెలగల సమావేశం నిర్వహిస్తామన్నారు.

ముగిసిన క్రికెట్ టోర్నమెంట్

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరులోని టిఆర్‌ఆర్ కాలేజీ గ్రౌండ్‌లో ఎస్‌ఆర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ సోమవారం జరిగింది. ఎవి స్పోర్ట్స్, బిఎన్‌ఆర్ లెవెల్స్ మధ్య జరిగిన మ్యాచ్ లో బియన్‌ఆర్ లెవెల్స్ టీమ్ విజేతగా నిలిచింది. ఈ టోర్నమెంట్లో విన్నర్స్ కు మొదటి బహుమతిగా రూ. 20వేలను కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు ప్రకటించగా సోమవారం తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు చేతుల మీదుగా బియన్‌ఆర్ లెవెన్స్ కు నగదు బహుమతి అందజేశారు. నిర్వాహకులు పి.రాజేష్, బి.సుధాకర్, కె. ఓంకారం, కే.అక్షయ్, ఎన్ భరత్ కుమార్ తోపాటు పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, రాష్ట్ర ముస్లిం మైనార్టీ అధికార ప్రతినిధి షేక్ రఫీ, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి కూనం నరేంద్ర, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు వడ్డెళ్ళ రవిచంద్ర, ముప్పవరపు వేణు ఉన్నారు.

మైక్రో కంట్రోలర్ రూపకల్పనపై

'ప్రకాశం'లో వర్క్ షాప్

ప్రజాశక్తి-కందుకూరు : ఆర్‌డినో ప్రోగ్రామింగ్ లాంగ్వేజి పారిశ్రామిక-హోమ్ అప్లయన్స్‌లో వినియోగించే మైక్రో కంట్రోలర్ బోర్డులకు రూపకల్పనకు ఉపయోగపడుతుందని ఎపి స్కిల్ డెవలప్మెంట్ శిక్షకులు బి.మహీందర్ వెల్లడించారు. ఎపి.ఎస్.డి.సి ద్వారా ఎన్నో ఆధునిక కోర్సుల శిక్షణకు అవకాశాలు ఉన్నాయన్నారు. గ్లోబల్ స్థాయిలో ఉద్యోగ అవకాశాలు పుష్కలంగా ఉండే కోర్సులు వాటిలో ఉన్నాయన్నారు. సోమవారం ప్రారంభమైన వర్క్‌షాపు వారం రోజులు ప్రయోగాత్మకంగా బోధన ఉంటుందని అభయమిచ్చారు. కరస్పాండెంట్ కంచర్ల రామయ్య మాట్లాడుతూ సమర్థత,చిత్తశుద్ధి, నైపుణ్యం ఉన్నవారికి ఉద్యోగాల కొరత సమస్య లేదని స్పష్టం చేశారు. కళాశాల నిర్వహించే వర్క్ షాప్‌ల ద్వారా నైపుణ్యాలను మెరుగుపరు చుకుంటూ, ప్రాథమిక అంశాల పట్ల పట్టు సాధిస్తే పారిశ్రామిక రంగంలో ఉద్యోగ అవకాశాలను పొంద చ్చుని తెలిపారు. నైపుణ్యాలు ఉన్న ప్రతి విద్యార్థి ఉద్యోగం పొందేలా ప్రతి సంవత్సరం తమ కళాశాల క్యాంపస్ రిక్రూట్మెంట్ ను నిర్వహిస్తుం దన్నారు. వర్క్ షాప్ నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం బి. మహీధర ను స్కిల్ రిసోర్స్ పర్సన్‌గా నియమించింది. వర్క్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో విద్యార్థుల తో పాటు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్. రవికుమార్, ఈసీఈ విభాగ అధ్యాపకులు డాక్టర్ కె. హనుమంతరావు, ఐ. రామకోటేశ్వరరావు, యన్.శ్రీహరి, యస్.మాధవ, జి. సురేష్, యస్. కె మస్తాన్ వలి కిషోర్ కష్ణ లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మహీందర్

'ఇంటూరి' ఇంటింటి ప్రచారం

పజాశక్తి-కందుకూరు : పట్టణంలోని ఆర్‌టిసి డిపో వద్ద ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సిఎం జగన్మోహన్‌రెడ్డి ఉదయం లేస్తే చెప్పేవన్నీ పచ్చి అబద్దాలేనన్నారు. సంపూర్ణ మద్యపాన నిషేధం చేసిన తర్వాతే మళ్లీ ఓట్లు అడుగుతానని జగన్మోహన్ రెడ్డి ఆనాడు చెప్పారు. మరి మద్యనిషేధం చేశారా ? ఏ మొహం పెట్టుకొని ఇప్పుడు ఓట్లు అడుగుతారు అని ప్రశ్నించారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా తెలుగుదేశం, జనసేన పార్టీల కూటమి భారీ మెజారిటీతో అధికారం చేజిక్కించుకుంటుందని ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, వార్డు అధ్యక్షుడు మచ్చ మనోహర్, వార్డు నాయకులు నందనవనం రాము, శేఖర్, నందికనుమల్ల లక్ష్మణరావు, పీలా శ్రీనివాసులు, బొట్లగూడూరి శేషగిరిరావు, చల్లా మహేంద్ర, బెజవాడ సుబ్బారావు, ఎండ్లూరి బ్రహ్మయ్య, ఎం రమేష్, పాలడుగు వెంకటరావు, చుండూరి మాల్యాద్రి, జమ్ము చైతన్య, నాయకులు చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, వడ్డెళ్ళ రవిచంద్ర, కల్లూరి వెంకటేశ్వర్లు ఉన్నారు.

వైద్య ఆరోగ్య కేంద్రంలో తనిఖీ

ప్రజాశక్తి-గుడ్లూరు : స్థానిక ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ వైద్య అధికారి డాక్టర్ ఖాదర్‌వలి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. లెప్రసీ, టీవీ, బీపీ, షుగర్ రోగులు మండలంలో ఎంతమంది ఉన్నారని వైద్య అధికారులను ఆయన ప్రశ్నించారు. రోగుల వివరాలు పారదర్శకంగా నమోదు చేయాలని వారికి ఉచితంగా మందులు సకాలంలో అందజేయాలని వైద్య సిబ్బందిని ఆయన ఆదేశించారు. రికార్డులు పరిశీలించారు. రోగులను నిరంతరం పరిశీలించాలని ఏఎన్‌ఎంలని ఆదేశించారు. వైద్యాధికారి మారుతీ రావు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

'ఇంటూరి' శుభాకాంక్షలు

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలోని 16వ వార్డు ఖాజీపాలెంకు చెందిన షేక్ మొహమ్మద్ గౌసియా కుమారుడు షేక్ అబ్దుల్ మునాఫ్ నిఖా పట్టణంలోని షాదీఖానాలో సోమవారం జరిగింది. కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరావు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధుబాబు, రాష్ట్ర ముస్లిం మైనార్టీ అధికార ప్రతినిధి షేక్ రఫీ, పట్టణ ముస్లిం మైనార్టీ పార్టీ అధ్యక్షులు షేక్ సలాం, వి రవిచంద్ర, కందుకూరు నియోజకవర్గం ఐటీడీపీ అధ్యక్షులు షేక్ మున్నా, షేక్ ఫిరోజ్ నజీర్, షేక్ ఖలీల్, ఫాజిల్ ఉన్నారు.

ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలోని కోవూరు రోడ్డులో శ్రీ అంకమ్మ తల్లి ఫాస్ట్ ఫుడ్ , మినీ మీల్స్ హోటల్ నిర్వాహకులు చక్కా శ్రీనివాసులు ఆహ్వానం మేరకు నూతన హోటల్‌ను కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం ప్రారంభించారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు, శేఖర్, ముచ్చు వేణు, ముప్పవరపు వేణు ఉన్నారు.

మద్యపాన నిషేధంపై మాట తప్పిన సిఎం : టిడిపి

ప్రజాశక్తి-కందుకూరు : జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత కల్తీమద్యం , నకిలీమద్యం తాగి కొన్నివందల మంది పేదలు చనిపోయి వారికుటుంబాలు వీధినపడ్డాయని, వారిని ఆదుకోవడంలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఆరోపించారు. సోమవారం ఆయన మాట్లాడారు. జగన్ మోహన్ రెడ్డి ప్రతిపక్ష నేత హెూదాలో పాదయాత్ర చేస్తున్న సందర్భంగా మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత విడతల వారీగా మద్యపాన నిషేధం అమలు చేస్తామని మహిళలకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక విస్మరించారన్నారు.

సేంద్రియ కూరగాయలు విక్రయం

నెల్లూరు :కలెక్టరేట్లో ప్రతి సోమవారం సేంద్రియ కూరగాయలను విక్రయించనున్నట్లు జిల్లా గ్రామీణాభివద్ధి శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ సాంబశివరెడ్డి తెలిపారు. సోమవారం కలెక్టరేట్లో సేంద్రియ కూరగాయల స్టాల్స్ ఏర్పాటు చేశారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ సాంబశివారెడ్డి మాట్లాడారు.

కమిషనర్‌కు అభినందనలు

ప్రజాశక్తి - కందుకూరు : పట్టణంలో కొత్తగా విధుల్లో చేరిన మున్సిపల్ కమిషనర్ కష్ణారెడ్డిని కలిసిన కందుకూరు పట్టణ టిడిపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, రాష్ట్ర ముస్లిం మైనార్టీ అధికార ప్రతినిది షేక్ రఫీ, రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు, పట్టణ పార్టీ ఉపాధ్యక్షుడు వడ్డెళ్ల రవిచంద్ర, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పులి నాగరాజు, ఎంవేణు పాల్గొన్నారు..

'జగనన్నకు చెబుదాం' అర్జీలకు సత్వర పరిష్కారం : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు

'జగనన్నకు చెబుదాం'లో వచ్చిన అర్జీలపై ప్రత్యేక దష్టి పెట్టి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ ఎం .హరి నారాయణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలోకలెక్టర్ ఎం. హరి నారాయణన్ ,జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ , జిల్లా రెవెన్యూ అధికారి ఎస్. లవన్న , అసిస్టెంట్ కలెక్టర్ సంజనాసింహ జిల్లా పరిషత్ డిప్యూటీ సిఇఒ చిరంజీవి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను అధికారులకు ఇచ్చి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పిడి డిఆర్డిఏ సాంబశివారెడ్డి, జడ్పీ సీఈవో కన్నమ నాయుడు, డిపిఓ సుస్మిత డిఎంహెచ్ఓ డా.పెంచలయ్య ,పిడి హౌసింగ్ నాగరాజు, డిఇఓ గంగాభవాని, పి.డి ఐ సి డి ఎస్ హేనా సుజన్ పిడి మెప్మా రవీంద్ర డిసిహెచ్‌ఎస్ డా.రమేష్ నాథ్ ,జెడి అగ్రికల్చర్ సత్యవాణి ,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

115 ఫిర్యాదులు

ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక "స్పందన" కార్యక్రమంలో బాధితుల నుంచి 115 ఫిర్యాదులు అందుకున్నామని ఎస్‌పి డాక్టరు కె.తిరుమలేశ్వరరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 'స్పందన' కార్యక్రమంలో బాధితుల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల్లో అధికంగా ఉద్యోగాలు, భర్త/అత్తారింటి వేధింపులు, దొంగతనం, భూ, ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, బ్యాంక్ నందు లోన్స్, సైబర్, అధిక వడ్డీలు, అనధికార చీటీలు, ఉద్యోగాలు, కుటుంబ కలహాలు, వద్ద తల్లిదండ్రులు వేధింపులు, నమోదైన కేసులలో పురోగతి, ఇతర వివాదాలు సమస్యల ఫిర్యాదులు అందాయన్నారు.

అత్యధిక పెన్షన్ మంజూరు చేయాలి

నెల్లూరు :ఈపిఎస్ పెన్షదారులందరికీ అత్యధిక పెన్షన్ మంజూరు చేయాలని, కనీస పెన్షన్‌గా రూ.9వేలు అందజేయాలని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పెన్సనర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం స్థానిక ప్రావిడెంట్ ఫండ్ కార్యాలయం ఎదుట ఈపిఎస్ పెన్షనర్ల జాతీయ సమన్వయ కమిటీ పిలుపు మేరకు ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టారు. ఎపిఆర్‌పిఏ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.చంద్రమౌళీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరాహార దీక్ష కార్యక్రమానికి హాజరైన పెన్షనర్లకు నాయకులు సిహెచ్ నాగభూషణం, జి.చంద్రమౌళి, జి.శంకరయ్య, ఎం.ఆర్‌రెడ్డి, ఉదయభాస్కర్ ఎర్ర రిబ్బన్లు వేసి వినూత్న రీతిలో ప్రభుత్వానికి నిరసన తెలిపారు. మీడియాతో నాయకులు మాట్లాడుతూ ఈపిఎస్ పెన్షనర్లకు డిఎ అందజేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. ఈ శిబిరంలో ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర సహాయ ప్రధాన కార్యదర్శి కట్టా సుబ్రహ్మణ్యం పాల్గొని పెన్షన్‌దారులు చేస్తున్న పోరాటానికి తమ సంఘీభావం తెలిపారు. విద్యారంగం నుంచి లక్ష్మీనరసింహులు, ఆర్‌టిసి నుంచి సుగుణమ్మ, నారాయణ, బి.వి.రమణయ్య, పి. సుబ్రహ్మణ్యం, మనోహర్, నిప్పో రంగం నుంచి దయాకర్, డైయిరీ రంగం నుంచి ఆర్ .ప్రసాదరావులు పాల్గొని ప్రసంగించారు. పిఎఫ్ అధికారిని కలిసి తమ సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేయాలని వినతిపత్రం అందజేశారు.

నిరసన దీక్ష చేస్తున్న పెన్షనర్లు

నేడో..రేపో శుభవార్త

సన్నిహితులతో ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు శాసనసభ నియోజకవర్గ వైసిపి అభ్యర్థిగా శాసనసభ్యుడు మానుగుంట మహీధర్‌రెడ్డికే మళ్లీ అభ్యర్థిత్వాన్ని ఆ పార్టీ అధిష్టానం మంగళవారం లేదా ఆ మరుసటి రోజో ప్రకటించే అవకాశముందని చెబుతున్నారు. మంగళవారం శుభవార్త వింటారని తన సన్నిహితులతో మహీధర్ రెడ్డి ఆదివారం అన్నట్లుగా తెలిసింది. శుభవార్త అంటే ఆయన అభ్యర్థత్వాన్ని అధికారికంగా ప్రకటించడమేనని వైసిపి కార్యకర్తలు భావిస్తున్నారు. సోమవారం శాసనసభ సమావేశాల కోసం మహీధర్ రెడ్డి అమరావతి వెళ్లారు. అక్కడే ఆయన పార్టీ అధిష్టానంతోను తుది చర్చలు జరిపారని తెలిసింది. ఇప్పటికే నాలుగు సార్లు ఈ నియోజకవర్గం నుంచి గెలుపు గుర్రం ఎక్కిన మహీధర్‌రెడ్డి ప్రస్తుతం శాసనసభ్యుడుగా కొనసాగుతున్నారు. కొన్ని రోజులుగా ఈసారి పార్టీ టికెట్ ఆయనకు లభించకపోవచ్చునని ప్రచారాలు ముమ్మరంగా సాగాయి. వచ్చే ఎన్నికల్లో ఈ నియోజకవర్గాన్ని యాదవ సామాజిక వర్గానికి కేటాయించాలని వైసిపి అధిష్టానం ఆలోచన చేయడం వల్లనే ఈ ప్రచారం సాగింది. కనిగిరి శాసనసభ్యుడు బుర్ర మధుసూదన్ యాదవ్‌ను ఈసారి కందుకూరు బరిలోకి దింపాలని అధిష్టానం ప్రతిపాదించింది. బుర్రా అందుకు సముఖత వ్యక్తం చేయకపోవడంతో పార్టీ అభ్యర్థి ఎవరనే విషయంలో మూడు వారాలుగా ఉత్కంఠ నెలకొంది. చివరకు బుర్ర మధుసూదన్ యాదవ్ తాను కందుకూరుకి వెళ్లనని అధిష్టానానికి తెగేసి చెప్పిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే మహీధర్ రెడ్డిని తిరిగి ఎన్నికల బరిలోకి దింపాలని అధిష్టానం భావి స్తున్నట్లు తెలిసింది. అయితే ఈ సమాచారం వైసిపిలోని అసమ్మతి వాదులకు పిడుగుపాటు అయింది. నియోజ కవర్గంలో కొంతమంది వ్యక్తులు తమకు తాము అసమ్మతి వాదులుగా ముద్ర వేసుకొని తిరుగు తున్నారు. వారు ఇటీవల కందుకూరు పార్టీ అభ్యర్థిత్వం తనదేనంటూ ప్రచారం చేసుకుంటూ వైసిపి వెనకబడిన తరగతుల విభాగం నాయకుడు బోట్ల రామారావు చెంతకి చేరారు. బోట్ల రామారావు ఇటీవల కందుకూరులో నిర్వహించిన వెనకబడిన తరగతుల విభాగం విలేకర్ల సమావేశంలోనూ అస్మతివాదులు పాల్గొన్నారు. ఒకవైపు మహీధర్ రెడ్డి అభ్యర్థత్వం ఖరారు అవుతుందన్న పరిస్థితుల్లోనూ బోట్ల రామారావు తనకే పార్టీ టిక్కెట్ అంటూ చెప్పుకుంటున్నారు.



మహీధర్‌రెడ్డి, ఎంఎల్‌ఎ

20 కుటుంబాలు టిడిపిలో చేరిక

పొదలకూరు :మంత్రి కాకాణి వచ్చే ఎన్నికల్లో మళ్లీ గెలిస్తే నడిరోడ్డులో సర్వేపల్లిని అమ్మేస్తాడని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు ,మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విమర్శించారు. సోమవారం మండలంలోని నేదురుపల్లి పంచాయితీలోని యర్రబల్లిలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న సోమిరెడ్డి.ఇంటింటా తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. బెల్లంకొండ తిరుపతి, బత్తల అంజయ్య ఆధ్వర్యంలో పలువురు పార్టీలో చేరారు. టిడిపి మండల పార్టీ అధ్యక్షులు తలచీరు మస్తాన్ బాబు, బొద్దులూరి మల్లికార్జున్ నాయుడు ,రవీంద్రనాయుడు, కోడూరు పెంచల భాస్కర్ రెడ్డి అక్కెం సుధాకర్ రెడ్డి, అజయ్,అడపాల.సుధాకర్ రెడ్డి, యర్రబల్లి నాయకులు మాదాల నల్లప నాయుడు, భాస్కర్ నాయుడు, ప్రసాద్ , పెంచలయ్య, కంచర్ల వెంకటేశ్వర్లు ,పెంచలయ్య యాదవ్ ఉన్నారు.

నిజాయతీ గల నేత 'కాకాణి' : జెడ్‌పిటిసి

ప్రజాశక్తి -పొదలకూరు :మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి నీతి నిజాయితీలు కలిగిన నాయకుడని పొదలకూరు జడ్పిటిసి తెనాలి నిర్మల పేర్కొన్నారు. పొదలకూరు ఆర్ అండ్ బి విశ్రాంతి గహంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. నెల్లూరు కోర్టులో జరిగిన ఫైళ్ళ చోరీ కేసులో కాకాణి ప్రమేయం లేదని సి.బి.ఐ క్లీన్ చిట్ ఇచ్చిందని గుర్తు చేశారు. ఈ విషయంలో చంద్రబాబు నుంచి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వరకు పలువురు రకరకాలుగా ఆరోపణలు చేశారని, వారంతా ఇప్పుడు తమ నాయకుడికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సర్వేపల్లి నియోజకవర్గంలో ప్రజల అభిమానాన్ని చూరగొన్న ఆయనకు దొంగతనం చేయాల్సిన అవసరం లేదన్నారు. అవినీతికి పాల్పడమని ఆయన ఎవరినీ ప్రోత్సహించరని తెలిపారు. పి. రమణారెడ్డి,వేణుంబాక చంద్రశేఖర్ రెడ్డి, మద్దిరెడ్డి రమణారెడ్డి, ఎం. శేఖర్, వాకాటి శ్రీనివాసులు రెడ్డి, సోమా భాస్కర్, భారతమ్మ, యు. లక్ష్మీనారాయణ, భాస్కర్ రెడ్డి ఉన్నారు.

కావ్యక్రిష్ణారెడ్డిని సన్మానిస్తున్న టిడిపి నాయకులు

కావలి టిడిపి ఇన్‌ఛార్జిగా 'దగుమాటి'

ప్రజాశక్తి-కావలి

కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జిగా దగుమాటి వెంకట కృష్ణారెడ్డిని రాష్ట్ర టిడిపి అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు ఆదివారం నియమించారు. అక్కడనుండి అర్ధరాత్రి ఇంటికి తిరిగి వచ్చిన క్రిష్ణారెడ్డిని కావలి టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో రాష్ట్ర అధ్యక్షులు కె.అచ్చెన్నాయుడు కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జిగా కావ్య క్రిష్ణారెడ్డిని నియమించడంతో కావలి నియోజకవర్గంలోని టిడిపి శ్రేణులు, కావ్య క్రిష్ణారెడ్డి అభిమానులు నియోజకవర్గంలో సంబరాలు నిర్వహించారు. కావలి నియోజకవర్గంలోని తెలుగుదేశం శ్రేణులు సోమవారం కావ్య క్రిష్ణారెడ్డి కార్యాలయానికి చేరుకొని ఆయనను గజమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాల నుండి వాహనాల్లో టిడిపి శ్రేణులు, అభిమానులు కావ్య కార్యాలయం వద్దకు చేరుకోవడంతో, కార్యాలయం జన సముద్రాన్ని తలపించింది. బాణసంచా పేలుస్తూ, కేకులు కట్ చేస్తూ, స్వీట్లు పంచుతూ అభిమానులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ దోపిడీలకు, అరాచకాలకు, అక్రమాలకు నిలయంగా కావలి నియోజకవర్గం మారిపోయిందని విమర్శించారు.

కావ్య కృష్ణారెడ్డి కలిసిన టిడిపి నాయకులు

ప్రజాశక్తి-కావలి రూరల్

టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో రాష్ట్ర అధ్యక్షులు కె.అచ్చెన్నాయుడు కావలి నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జిగా కావ్య కృష్ణారెడ్డిని నియమించడంతో సోమవారం మండల పరిధిలోని కొత్తపల్లి టిడిపి నాయకులు కార్యకర్తలు ముసునూరులోని కావ్య క్రిష్ణారెడ్డి నివాసంలో ఆయన్ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో చిమ్మిలి మార్కండేయులు, శ్రీనివాసులు, మహేష్, వెంకటేశ్వర్లు, చిన్న బాబు, గోవిందు, వేణు, అనిల్ కుమార్ తో పాటు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్‌డిఒ మధులత

స్పందన అర్జీలను త్వరగా పరిష్కరించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన స్పందన జగనన్నకు చెబుదాం రా కార్యక్రమంలో వచ్చే అర్జీలను పరిశీలించి బాధ్యతగా వ్యవహరించాలని ఆత్మకూరు ఆర్‌డిఒ కె.మధులత పేర్కొన్నారు. సోమవారం తన కార్యాలయంలో ఆమె అధికారులతో కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించారు. అనంతసాగరం, మర్రిపాడు, అనవసముద్రంపేట మండలాల నుంచి భూ సమస్యల గురించి అర్జీలు అందజేయడంతో ఆయా తహశీల్దార్లకు పరిష్కారమయ్యే సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారులను కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఫజులుల్లా, ఆర్ఐ ఖాసీం, పలు శాఖ అధికారులు పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న మిడ్డేమీల్స్ కార్మికులు

సమస్యల పరిష్కారానికి వినతి

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలో మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం ఎంఇఒ ఎంపిడిఒ, తహశీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి బత్తల రత్నయ్య మాట్లాడుతూ భోజన కార్మికులకు, మెనూ ఛార్జీలు పెంచాలని, గ్యాస్‌ను ప్రభుత్వమే సప్లయి చేయాలని, పని బద్రత కల్పించాలని, కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే నెలనెలా బిల్లులు ఇవ్వాలని, రాజకీయ వేధింపులు ఆపాలన్నారు. కార్యక్రమంలో మిడ్డే మిల్స్ మండల కమిటీ రాములమ్మ, జమీలా, మల్లీశ్వరి, వాణి, సరస్వతి, రమణమ్మ, సంపూర్ణ పాల్గొన్నారు.

టిడిపి పట్టణాధ్యక్షులుగా 'గుత్తికొండ'

ప్రజాశక్తి-కావలి

కావలి ఏరియా గవర్నమెంట్ హాస్పిటల్ మాజీ ఛైర్మన్ గుత్తికొండ కిషోర్ బాబును "పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు"గా నియమించారు. గతంలో పట్టణ టిడిపి అధ్యక్షులుగా గ్రంధి యానాది శెట్టి పనిచేశారు. ఆయన మరణానంతరం ఆ పదవిలో గుత్తికొండ కిషోర్ బాబును నియమిస్తున్నట్లు టిడిపి జాతీయ కార్యాలయం నుండి రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు నియామక ఉత్తర్వులలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా కావలి పట్టణ టిడిపి నాయకులు, కార్యకర్తలు శాలువాలు, పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు బొగ్గవరపు శ్రీనివాసరావు, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ పోతంగంటి అలేఖ్య, చిట్టబత్తిన మాల్యాద్రి, జ్యోతి బాబురావు, పోతుగంటి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

'ఓట్ ఫర్ ఒపిఎస్' పోస్టర్ ఆవిష్కరణ

ఉదయగిరిలో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

ఎఎస్‌పేటలో..

కోవూరులో...

ప్రజాశక్తి-ఉదయగిరి

ఉదయగిరి యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో సోమవారం ఓట్ ఫర్ ఒపిఎస్ పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు గాజులపల్లి సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఓపిఎస్ సాధనే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయ కార్యకర్తలు, సిపిఎస్ ఉపాధ్యాయులు జిల్లా నాయకులు తిరుపతయ్య, రాష్ట్ర కౌన్సిలర్ చంద్రశేఖర్ రెడ్డి, ఎఫ్‌డబ్ల్యుఎఫ్ కన్వీనర్ నాయబ్ బాషా, అధ్యక్షులు షేక్ హనీఫ్, ప్రధాన కార్యదర్శి పఠాన్ సుబ్బారెడ్డి, దుర్గాప్రసాద్, వెంకట్ రెడ్డి, తదితరులున్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వారం రోజులలోనే సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరిస్తానని చెప్పి మాట తప్పారని రాబోయే ఎన్నికలలో ఏ పార్టీ అయితే ఉద్యోగస్తులకు ఉపాధ్యాయులకు పాతపెన్షన్ పునరుద్ధరిస్తామని హామీనిచ్చి మేనిఫెస్టోలో చేర్చిన వారికే తమ ఓటు అనే నినాదంతో యుటిఎఫ్ నాయకులు పేర్కొన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం ఓట్ ఫర్ ఒపిఎస్ గోడపత్రికలను ఎఎస్‌పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించారు. యుటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ మల్లికార్జునరావు, మండల అధ్యక్షులు కె వి వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఖాజా రహమతుల్లా, గౌరవ అధ్యక్షులు జిలానిపాషా, యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులున్నారు.

ప్రజాశక్తి-కోవూరు: కోవూరు తాలూకా ఆఫీస్ ఆవరణలో కోవూరు యుటిఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఓట్ ఫర్ ఒపిఎస్ పోస్టరును జిల్లా ప్రధానకార్యదర్శి చలపతి శర్మ మండల విద్యా వనరుల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేస్తామని పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని చెప్పి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత అది సాధ్యపడదని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మాట తప్పి మడమతిప్పారని, సిపిఎస్ తానే జిపిఎస్ అనే కొత్త సిస్టం ని తీసుకువచ్చాడని ఎద్దేవా చేశారు. మరల ఎన్నికలు సమీపిస్తుండటంతో యుటిఎఫ్ రాజమండ్రిలో పెద్ద ఎత్తున సభ జరిపి అన్ని రాజకీయ పార్టీలను ఆహ్వానించి పాత పెన్షన్ విధానం పై తమ వైఖరిని తెలియజేయాలని కోరారు. ప్రస్తుతం అధికారంలోకి వస్తాయనుకుంటున్న రాజకీయ పార్టీలు సిపిఎస్ విధానాన్ని విడనాడి, పాత పెన్షన్ విధానాన్ని తీసుకొస్తాం అన్న వారికే ఉద్యోగ ఉపాధ్యాయ వర్గం వారి కుటుంబాలు ఓటు వేస్తాయని తెలియజేశారు. నెలరోజుల పాటు పోస్టర్ ఆవిష్కరణ ,పోస్ట్ కార్డు ఉద్యమం, రాజకీయ పార్టీలను కలవడం తదితర కార్యక్రమాలకు యుటిఎఫ్ శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి భారతి, ఖాజావలి, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస, ప్రసాద్, వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు పుష్పలత, ప్రసన్న, మురళి, రవికుమార్, జయప్రకాష్ తదితర మండల కమిటీ నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్ షేక్ ఫజులుల్లా

5వ వార్డులో స్పెషల్ శానిటైజేషన్ డ్రైవ్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని మెరుగైన పారిశుధ్యం నిర్వహణకు అధిక ప్రాధాన్యత ఉంటుందని నూతన మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా తెలిపారు. సోమవారం సాయంత్రం ఆత్మకూరు పట్టణంలోని 5వ వార్డులో పలు విధులు జరుగుతున్న స్పెషల్ శానిటైజేషన్ డ్రైవ్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకట రమణమ్మ, జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య, స్థానిక వార్డు కౌన్సిలర్ మహబూబ్ బాషా, ఇతర కౌన్సిలర్లతో కలిసి పరిశీలించారు. మురుగు నీరు సజావుగా పోయేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నమన్నారు. ఎక్కడైనా డ్రెయినేజీ కాలువలలో చెత్త పేరుకొను ఉంటే చెత్తను తొలగించి పంపించే విధంగా కార్మికులు పనిచేయాలని, పట్టణంలో ఎక్కడ చెత్త ఉండకూడదని ఎప్పటికప్పుడు చెత్తను తొలగించాలని వారికి సూచించారు. కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, కౌన్సిలర్లు పొడమేకల పెంచలయ్య, మొలబంటి రాజశేఖర్, నలిశెట్టి సీనయ్య, రహీం, ఆర్ఐ ఖాసీం, ఎఇ ప్రసాద్ తదితరులున్నారు.

'సంయుక్త' ఆధ్వర్యంలో బ్యూటీ పార్లర్ ప్రారంభం

ప్రజాశక్తి-కావలి

పట్టణంలోని తుపాన్ నగర్, శివాలయం రోడ్డులో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్న నిరుపేద మహిళకు, సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో సంస్థ సభ్యుల సహకారంతో స్వయం ఉపాధిని కల్పించాలనే ఉద్దేశంతో సోమవారం "శ్రీలక్ష్మి లేడీస్ టైలరింగ్, బ్యూటీ పార్లర్" షాపు ప్రారంభోత్సవం చేశారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, సంస్థ సభ్యులు ఎమ్.అజిత్ బాబు, ఎమ్‌విఎన్ ప్రసాదరావు, షేక్.ఖాధర్ బాషా, కుట్టు శిక్షణా ట్రైనర్ ఆయేషా, మగ్గం శిక్షణా ట్రైనర్ జుబేదలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు అజిత్ బాబు, ప్రసాదరావు, ఖాధర్ బాషాలు మాట్లాడుతూ తమ సంస్థ సభ్యుల సహకారంతో నేడు పేద మహిళలకు స్వయం ఉపాధిని కల్పించడం సంతోషంగా ఉందని తెలిపారు. శ్రీ లక్ష్మి సంయుక్త సేవాసంస్థ ద్వారా కుట్టు శిక్షణ, బ్యూటీ పార్లర్ శిక్షణ, మగ్గం శిక్షణ నేర్చుకున్నట్లు తెలిపారు. మహిళాసాధికారత కోసం సంయుక్త సేవా సంస్థ కృషి చేస్తూ ఉందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి సంయుక్త సేవాసంస్థ ద్వారా అవకాశాలు కల్పిస్తామని హామీనిచ్చారు. కావలి పట్టణంలోని ప్రజలు శ్రీలక్ష్మి దగ్గర బట్టలు కుట్టించుకోవాలని తెలిపారు. అలాగే బ్యూటీ పార్లర్ ద్వారా పెళ్లి కుమార్తెల మేకప్, మెహందీ కూడా ఎంతో అందంగా వేయడం జరుగుతుందని తెలిపారు. శ్రీ లక్ష్మి మాట్లాడుతూ సంయుక్త సేవాసంస్థ ద్వారా ఉచితంగా కుట్టు శిక్షణ, మగ్గం శిక్షణ, బ్యూటీ పార్లర్ నేర్చుకున్నానని తెలిపారు. చిన్న వయసు నుంచే తన ఆరోగ్యం బాగలేదని తెలిపారు. సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర తన పరిస్థితిని గుర్తించి తనకు స్వయం ఉపాధి కల్పించారని తెలిపారు. సంయుక్త సేవాసంస్థకు, సంస్థ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.

లా కాలేజీ వైస్ ప్రెసిడెంట్‌గా కోవూరు వాసి ఎన్నిక

ప్రజాశక్తి-కోవూరు : నగరంలోని ఏకైక లా కాలేజ్ విఆర్ లా కాలేజ్ ఎంతోమంది న్యాయవాదులు ఈ కాలేజీలో లా చదువును అభ్యసించారు. నగరంలో జరిగిన విఆర్ లా కాలేజ్ నూతన కార్యవర్గ కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. ఈ కమిటీలో వైస్ ప్రెసిడెంట్‌గా కోవూరువాసి బొమ్మిశెట్టి సుకుమారును సుప్రీంకోర్టు అడ్వకేట్ పూసల రమేష్ అభినందించారు. సుకుమార్ మాట్లాడుతూ లా కాలేజీలో విద్యార్థుల తరఫున అహర్నిశలు కష్టపడి పనిచేస్తానని, విద్యార్థుల సమస్యలను కాలేజీ యాజమాన్యానికి తెలియపరచి సమస్యలకు తగు పరిష్కారాలు వచ్చేలా కృషి చేస్తానన్నారు.

ఎంపిడిఒగా బాలాజీ నాయక్ బాధ్యతలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బి.బాలాజీ నాయక్ సోమవారం నూతనంగా బాధ్యతలు చేపట్టారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కేంద్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు ఇతర ప్రాంతాలకు బదిలీ అయ్యారు. అందులో భాగంగా తిరుపతి జిల్లా చంద్రగిరి ఎంపిడిఒగా పనిచేస్తున్న బి.బాలాజీ నాయక్ ఆత్మకూరు ఎంపిడిఒగా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలలో తన వంతు విధులను నిర్వహించి అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. అనంతరం ఆర్‌డిఒ కె.మధులతను మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో ఎఒ శ్రీనివాసులు, సీనియర్ అసిస్టెంట్ కంటే ప్రసాద్, టైపిస్టు రామకృష్ణ, తదితరులున్నారు.

ఇతర డిపోల బస్సులు రావాలని వినతి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ప్రజల సౌకర్యార్థం ఉదయగిరి, కడప, కర్నూలు, అనంతపురం, మంత్రాలయం, గుంతకల్లు, కళ్యాణదుర్గం ఆర్‌టిసి డిపో బస్సులను ఆత్మకూరు పట్టణం ఆర్‌టిసి బస్టాండ్ వద్దకు వచ్చి వెళ్లే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు ఆధ్వర్యంలో డిపో మేనేజర్ కరిముల్నీషాకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్.సంధాని మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణం నియోజకవర్గ కేంద్రంగా ఏర్పడడంతో మండలాల నుండి గ్రామాల నుండి వారు పనుల నిమిత్తం రాకపోకలు నిత్యం వందలాది మంది ప్రయాణిస్తూ ఉంటారు. అంతేకాకుండా రాత్రి 9గంటలు అయిన తర్వాత నెల్లూరు నుండి వచ్చే బస్సులు లేక పట్టణ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నెల్లూరు నుండి కడప, ఉదయగిరి బస్సులు మాత్రం ఉండడంతో ఆ బస్సుల్లో నెల్లూరులో ఎక్కి నెల్లూరుపాలెం సెంటర్లో దిగితే ఆ సమయంలో కనీసం ఆటోల సౌకర్యం కూడా లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ విషయాన్ని డిపో మేనేజర్ గమనించి ఇతర డిపోల బస్సులను ఆత్మకూరు పట్టణానికి వచ్చే విధంగా తమవంతు కృషి చేయాలని ఆమెని కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కృష్ణమోహన్, వాగాల శ్రీహరి, మహబూబ్‌బాషా, సాలారుద్దీన్, బాల కొండయ్య, బాబ్జి, తదితరులు పాల్గొన్నారు.

డిపో మేనేజర్‌కు వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

బ్యాంక్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తా..

- నూతన చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన గునపాటి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

సహకార బ్యాంకును అభివృద్ధి పథంలో నడిపించి రైతులకు అన్నివిధాల సహాయ పడతానని, బ్యాంకును లాభాల బాటలో నడిపి మంచిపేరు తీసుకొస్తానని నూతన చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన గుణపాటి సురేష్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఇందుకూరుపేట సహకార బ్యాంక్ ఆవరణలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకారానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇందుకూరుపేట సెంటర్ నుండి కోపరేటివ్ బ్యాంక్ వరకు సురేష్ రెడ్డి అభిమానులు భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో సురేష్ రెడ్డి మాట్లాడుతూ రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని వే బ్రిడ్జి ఏర్పాటు చేస్తానని అదేవిధంగా షాపింగ్ మాల్ ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. గుణపాటి రామచంద్రారెడ్డి ఆశయ సాధన మేరకు బ్యాంక్ అభివృద్ధికి కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి, బ్యాంకు డైరెక్టర్లు, అధికారులు ఇతరుల సలహాలతో రాజకీయాలకతీతంగా కృషి చేస్తానని భరోసానిచ్చారు. కార్యక్రమాలలో జిల్లా ప్రజా పరిషత్ వైస్ చైర్మన్ శ్రీహరి, కోట జయలక్ష్మి, బ్యాంక్ డైరెక్టర్లు సంఘం వెంకయ్య, కృష్ణ ప్రసాద్, హనుమంతు నాయుడు, రామచంద్ర నాయుడు, బిమవరపు వెంకట కృష్ణారెడ్డి, రావూరు సర్పంచ్ వెంకట శేషయ్య, గురజాల జ్ఞానస్వరూప్, భానునాయుడు, వాసు, తుమ్మతాటి రమేష్, అధికసంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.


చైర్మన్‌ను సన్మానిస్తున్న దృశ్యం

రామస్వామి ఆస్పత్రిలో అరుదైన శస్త్రచికిత్స

ప్రజాశక్తి-కావలి

పట్టణంలోని డాక్టర్ రామస్వామి మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌లో ఆదివారం రాత్రి ఒక మహిళకు అరుదైన శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. డాక్టర్లు వివరాల మేరకు.. ఒక మహిళకు మూడు సంవత్సరాల నుంచి కుడి మోకాలు నొప్పితో బాధపడుతూ డాక్టర్ రామస్వామిని సంప్రదించగా డాక్టర్ రామస్వామి ఆమెకు ఎంఆర్.ఐ. స్కానింగ్ తీసి, మోకాలులో కణిత ఉందని నిర్ధారించారు. దానినే "రికరెంట్ జెయింట్ సెల్ ట్యూమర్" వ్యాధి అంటారని దానిని ఆపరేషన్ చేసి తీసి వేయాలని సూచించారు. ఆమెకి ఆపరేషన్ చేసి కణితను తీసివేసి "టోటల్ నీ రీ ప్లేస్మెంట్" (మోకాళ్ల మార్పిడి అపరేషన్) చేశారు. ఇప్పుడు పేషంటు ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది. ఆమె మోకాలు నొప్పి నుంచి విముక్తికావడంతో బంధుమిత్రులు ఆనందం వ్యక్తం చేశారు. డాక్టర్ రామస్వామి విజయవంతంగా ఆపరేషన్ చేయడంతో ఆమె బంధు మిత్రులు ధన్యవాదాలు తెలిపారు.

'ఎంఎస్ఆర్'లో టెక్‌ఫెస్ట్

ప్రజాశక్తి-కావలి : ఎంఎస్ఆర్ డిగ్రీ కాలేజీలో సోమవారం "టెక్ ఫెస్ట్" నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నీ గ్రూపుల స్టూడెంట్స్ పాల్గోని వారి ప్రాజెక్ట్స్‌ను ప్రదర్శించారు. అందులో డ్రోన్, అర్డునో బేస్డ్ ప్రాజెక్ట్స్, నాన్‌కోడింగ్ రకరకాల ప్రాజెక్ట్స్‌తో పాటు నాన్ టెక్నికల్ ఈవెంట్స్ కూడా జరిపారు. టెక్‌ఫెస్ట్‌లో పలు కాలేజ్, స్కూల్ విద్యార్థులు సందర్శించారని కళాశాల కరస్పాండెంట్ జి.రాజ్ కుమార్‌చౌదరి, ప్రిన్సిపాల్ టి.ఉమ తెలిపారు.

ఇన్‌ఛార్జి కార్యదర్శిగా షేక్ కరీముల్లా

ప్రజాశక్తి-ఉదయగిరి

ఉదయగిరి పంచాయతీ ఇన్‌ఛార్జి కార్యదర్శిగా షేక్ కరీముల్లాను నియమించినట్లు ఎంపిడిఒ డి.ఈశ్వరమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉదయగిరి పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న ఆర్.నరసయ్యను వెంకటాచలం మండలం చెముడుగుంటకు బదిలీ అయ్యారన్నారు. ఆయన స్థానంలో శకునాలపల్లి పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న కరీముల్లాను ఉదయగిరి ఇన్‌ఛార్జిగా కార్యదర్శిగా నియమించామన్నారు. గతంలో కృష్ణంపల్లి, తిరుమలాపురం పంచాయతీ కార్యదర్శిగా మూడు సచివాలయాల డిడిఒ బాధ్యతతో పాటు ఇప్పుడు ఈ అదనపు బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు.

సాగునీరందించి రైతులను ఆదుకోండి

- రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల సంఘాల డిమాండ్

ప్రజాశక్తి జలదంకి : ఎండు ముఖాలు పట్టిన పంటకు సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం జలదంకి తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ మేరకు వినతి పత్రాన్ని ఇన్‌ఛార్జి తహశీల్దారు భరత్‌కు అందజేశారు. కావలి కాలువ కింద నిలువుపై ఉన్న పైర్లకు ఆరుతడి పైరులకు తక్షణం సాగునీరు ఇవ్వాలని జలదంకి మండల రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు, సిపిఐ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలో కావలి కాలువ కింద జలదంకి టెంకవారిపాలెం, ఎల్ఆర్ అగ్రహారం చెరువులతో పాటు బ్రాహ్మణక్రాక, గౌరవరం, మేజర్ల కింద సాగులో ఉన్న పొలాలకు సోమశిల జలాలే దిక్కని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు అధికారులు సూచనల మేరకు ఇక్కడ రైతులు పైర్లు ఆరుతడి పంటలు సాగు చేశారన్నారు పైర్లు పంటలు పక్వానికి వచ్చే సమయంలో సాగునీరు కరువైందన్నారు. దాంతో రైతులు దిక్కుతోచని స్థితిలోకి పూడుకు పోయి పంటలు ఎలా కాపాడుకోవాలో తెలియక గుండె బరువు ఎక్కి కొనరెళ తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ స్థితిలో రైతులను ఆదుకుంటే వారి కష్టాలు గట్టెక్కుతాయని, సాగునీరు అందించి ఆదుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు తాళ్లూరు మాల్యాద్రి, రైతుసంఘం జిల్లా కమిటీ సభ్యులు రావి మాల్యాద్రి, మండల వ్యవసాయ కార్మిక సంఘం కమిటీ సభ్యులు కుట్టుబోయిన శ్రీనయ్య, కే తిరుపాలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేలమూరి శివశేఖర్ రెడ్డి, చిన్న క్రాక జలదంకి సరిపడా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

ఆందోళన చేపడుతున్న రైతుసంఘాల నాయకులు

ఉచిత కంటి పరీక్షలు

ప్రజాశక్తి-కావలిరూరల్

మండల పరిధిలోని ముసునూరు టోల్‌ప్లాజా వద్ద జాతీయ భద్రత వారోత్సవాల్లో భాగంగా సింహపురి ఎక్స్‌ప్రెస్ వారి ఆధ్వర్యంలో డ్రైవర్లకు వాహనదారులకు డాక్టర్లు సరళ దేవి, మురళీకృష్ణ, ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి తగిన జాగ్రత్తలు సూచనలు తెలియజేశారు. కార్యక్రమంలో టోల్ ప్లాజా మేనేజర్ గణేష్, ఆపరేషన్ మేనేజర్ ఆనంద్ సింగ్, పిఆర్ఒ నరసింహారావు, చక్రవర్తి, టోల్‌ప్లాజా సిబ్బంది పాల్గొన్నారు.

పలుచోట్ల తహశీల్దార్ల బాధ్యతలు స్వీకరణ

నూతన తహశీల్దార్‌గా క్షమరాణి

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం తహశీల్దార్‌గా ఎం.క్షమరాణి సోమవారం ఉదయం బాధ్యతలు చేపట్టారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ సాధారణ బదిలీలలో భాగంగా గుంటూరు నుండి బదిలీ అయి బోగోలు మండలానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సిబ్బందితో కలిసి మండలంలోని పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు.

ప్రజాశక్తి-సంగం : సంగం నూతన తహశీల్దార్‌గా బి.రమాదేవి భాధ్యతలు చేపట్టారు. ఉప ఎన్నికల నేపథ్యంలో జరిగిన బదిలీలలో భాగంగా ఆమె ప్రకాశం జిల్లా నుండి సంగం తహశీల్దార్‌గా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సంతకం చేసి భాధ్యతలు తీసుకున్నారు. సంగం తహశీల్దార్‌గా ఉన్న నాగరాజు బాపట్లకు బదిలీ అయ్యారు. భాధ్యతలు చేపట్టిన తహశీల్దార్‌కు సిబ్బంది ఘన స్వాగతం పలికారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ఎన్నికలు సజావుగా జరిగేలా కషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్ కుమార్, రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ అశోక్ కుమార్, ఆర్ఐ రాజనారాయణ, విఆర్ఒలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అల్లూరు మండల తహశీల్దారుగా ఎన్.దుర్గేశ్వరరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన పల్నాడు జిల్లా వినుకొండ నియోజకవర్గం బొల్లపల్లి మండల తహశీల్దారుగా పనిచేస్తూ అల్లూరు మండలానికి ఎన్నికల విధులపై తహశీల్దారుగా బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహశీల్దారుగా పనిచేసిన కె.చంద్రశేఖర్ పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలానికి బదిలీపై వెళ్లారు.

నూతన తహశీల్దార్‌గా నెహ్రూ బాబు

ప్రజాశక్తి-ఉదయగిరి

తహశీల్దార్ కార్యాలయంలో నూతన తహశీల్దార్ కె.నెహ్రూబాబు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంటూరు జిల్లా నిజాంపట్నం మండలం నుంచి బదిలీపై వచ్చామన్నారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మండల ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ముందుగా తహశీల్దార్‌కు కార్యాలయ సిబ్బంది పూలగుచ్ఛంతో స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ షేక్ ఫజిహా, సీనియర్ అకౌంటెంట్ సంధాని, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తహశీల్దార్‌గా నగేష్ బాధ్యతలు

ప్రజాశక్తి-కావలి రూరల్

పల్నాడు జిల్లా ఈపూరు మండలం తహశీల్దారుగా పని చేసిన కె.నగేష్ ఎన్నికల సాధారణ బదిలీల్లో భాగంగా కావలి తహశీల్దార్‌గా సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన కె.మాధవరెడ్డి టిపి గూడూరుకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియకు సంబంధించి అన్ని అంశాలు రాబోయే రెండు మూడు రోజుల్లో పూర్తిగా అవగాహన చేసుకుంటానని తెలిపారు. మండల పరిధిలో ఉన్న ప్రజానీకానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజల వద్ద నుండి వచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తూ ఎన్నికల ప్రక్రియ కూడా సజావుగా జరిగేందుకు తనవంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు.

CHANGE OF NAME

I, ADARSH REDDY (Old Name) Resident of 13-598, Opp:VB Jewellery, Chinna Bazar, Nellore -524001, SPSR Nellore Dt, A.P. Here by declare that I have Changed my name as **TAMBULURU ADARSH REDDY** (New Name) S/o.TAMBULURU AMARNATH REDDY.

24వ డివిజన్లో రోడ్డు నిర్మాణ పనులు

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్:
నెల్లూరు నియోజకవర్గంలోని 24 డివిజన్లోని ఎంఐజి కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఎప్పటినుంచో పెండింగ్లో ఉన్న రోడ్ల నిర్మాణ పనులు శరవేగంతో జరుగుతున్నాయి. ఎంఐజి కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలో యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్న రోడ్ల నిర్మాణ పనులను 24వ డివిజన్ ఇన్‌ఛార్జ్ ఉడతా మురళీయాదవ్ రోడ్డు పనులను సందర్శించి పరిశీలించారు. ఎన్నో సంవత్సరాలగా నిర్మాణాలకు నోచుకోని వివిధ రోడ్ల నిర్మాణ పనులు ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి నెల్లూరు రూరల్ ఇన్ఛార్జ్‌గా బాధ్యతలు చేపట్టిన శరవేగంతో జరుగుతూ పూర్తయ్యే దశకు చేరుకున్నాయని ఈ ప్రాంత ప్రజలు ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డికి ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.

నేడు 'డయల్ యువర్ డిఎం'

ప్రజాశక్తి-కావలి
ఫిబ్రవరి 6వ తేదీ మంగళవారం ఉదయం 11 నుండి 12 గంటల వరకు "డయల్ యువర్ డిఎం" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎపిఎస్ ఆర్‌టిసి కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు, ప్రయాణికులు 9959225643 నెంబర్‌కు ఫోన్ చేయడం ద్వారా ఈ కార్యక్రమంలో పాల్గొని తమ అమూల్యమైన సూచనలు, సలహాలు ఇచ్చి, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడానికి సహకరించాలని కోరారు. కావలి డిపో పరిధిలోని ప్రాంతాల ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సమస్యలను తెలపాలని, ఆర్‌టిసి కల్పిస్తున్న సౌకర్యాలు, పథకాలు, రాయితీల గురించి తెలుసుకుని కావలి డిపో అభివృద్ధికి దోహదపడాలన్నారు.

నేడు విద్యుత్ అదాలత్

ప్రజాశక్తి-కావలి
కావలి విద్యుత్ వినియోగదారులకు ఫిబ్రవరి 6వ తేదీన కావలి ఉదయగిరి రోడ్డులో ఉన్న ఎగ్జిక్యూటివ్ ఇంజినీరింగ్ కార్యాలయంలో ప్రత్యేక విద్యుత్ అదాలత్ ఏర్పాటు చేస్తున్నారని కావలి విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.ఎస్. బెనర్జీ తెలిపారు. ఈ ప్రత్యేక విద్యుత్ అదాలత్‌ను కావలి డివిజన్ పరిధిలో కావలి, అల్లూరు, కలిగిరి సబ్ డివిజన్లకు సంబంధించి ప్రత్యేకంగా నిర్వహించబ డునని తెలిపారు.
ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థకు చెందిన అధికారులైన చైర్‌పర్సన్ వి.శ్రీనివాస ఆంజనేయమూర్తి రిటైర్డ్ జడ్జి, కె.రామ మోహన్ రావు, ఎస్.ఎల్. అంజనీకుమార్, జి ఈశ్వరమ్మలు ఈ విద్యుత్ ప్రత్యేక అదాలత్‌లో పాల్గొంటారన్నారు. కావున కావలి డివిజన్ పరిధిలో ఉన్న విద్యుత్ వినియోగదారులు వారివారి సమస్యలను రాతపూర్వకంగా వచ్చి అందించాలని సమస్యల పరిష్కారం కోసం ఈ విద్యుత్ అదాలత్ ఏర్పాటు చేశామని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె.ఎస్. బెనర్జీ తెలిపారు.

ఎంపిడిఒకు వినతిపత్రం అందజేత

ప్రజాశక్తి-సంగం
సంగం ఎంపిడిఒ కార్యాలయంలో జరుగుతున్న జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో టిడిపి నాయకుల అధ్వర్యంలో హౌసింగ్ లబ్ధిదారులు ఎంపిడిఒ శేషగిరి రావుకు వినతిపత్రం సమర్పించారు. తమకు సిమెంట్ ఇవ్వకుండా హౌసింగ్ అధికారులు ఆన్‌లైన్‌లో ఇచ్చినట్లు చూపిస్తున్నారని తెలిపారు. కట్టిన నిర్మాణాలకు సక్రమంగా బిల్లులు పడటం లేదని తెలిపారు. తమకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు గుండ్లపల్లి శ్రీనివాసులు యాదవ్, నాయకులు కాకు వెంకటేశ్వర్లు యాదవ్, విజయ, కృష్ణారెడ్డి, రసూల్, తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

టిపిగూడూరులో వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు
మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిటిఐయు మండల కార్యదర్శి మారుబోయిన రాజా డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం భోజన కార్మికులు ధర్నా చేపట్టారు. మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు తమ్మిరెడ్డి రేవతి, పరుచూరి శీనమ్మల పర్యవేక్షణలో జరిగిన ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్నం భోజన కార్మికులకు కనీస వేతనం కింద 10 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. అంతేకాకుండా ప్రతి నెలా ఐదో తేదీలోపు వేతనాలు బిల్లులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.మెనూ ఛార్జీలు 20 రూపాయలు ఇవ్వాలని, పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా బడ్జెట్ పెంచాలని కోరారు. గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని, హైస్కూల్లో పనిచేస్తున్న వారికి వేతనాలు ఇవ్వాలని తెలిపారు. ఇకపోతే మధ్యాహ్న ధర్నా అనంతరం విద్యాశాఖ అధికారి సన్నపురెడ్డి వేణుగోపాల్ రెడ్డిని కలసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు సుభాషిణి, దామవరపు రమణమ్మ, రమ, మంజుల, మమత, వనమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం
మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం రూ.10వేలు ఇవ్వాలని సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం కార్మికులు ఎంఇఒ రత్నంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి చల్లకొలుసు మల్లికార్జున మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు పాదయాత్ర సందర్భంగా తాను అధికారంలోకి వస్తే మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికులకు రూ.10వేలు ఇస్తానే హామీ ఇచ్చారన్నారు. హామీ నెరవేర్చాలని కోరారు. అంతేగాక రోజురోజుకు నిత్యావసర ధరలు పెరిగిపోతున్నందున మెనూ ఛార్జీ 20 రూపాయలకు పెంచాలన్నారు. పనిచేసే ప్రాంతంలో అగ్నిప్రమాదం జరిగినప్పుడు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, రెండు జతలు యూనిఫామ్ ఇవ్వాలని కోరారు. సంవత్సరంలో 12 నెలలకు వేతనాలు చెల్లించాలన్నారు. చనిపోయిన వారికి మట్టి కింద ఖర్చులు 10 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. రాగిజావ ఖర్చులు చెల్లించాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, ప్రభుత్వం ఉద్యోగాలు గుర్తించాలన్నారు. కార్యక్రమంలో మిడ్ డే మీల్స్ మండల కార్యదర్శి అన్న పూర్ణమ్మ, భాగ్యలక్ష్మి, నిర్మల, సుభాషిణి, వెంకటరమణమ్మ, సుశీలమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


బుచ్చిలో వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం

సమస్యలు పరిష్కరించాలని సిపిఎం ధర్నా

ప్రజాశక్తి-ముత్తుకూరు
నాన్ ఫిషర్మెన్ ప్యాకేజీ బ్యాలెన్స్ 25 వేల రూపాయలు పై కాలుష్యం ప్యాకేజీ కుటుంబానికి 25 కేజీల బియ్యం మూడు వేల రూపాయలు నగదు చెల్లించాలని స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గడ్డం అంకయ్య మాట్లాడుతూ మండలంలో 20 పంచాయతీలు ఉన్నాయన్నారు.చుట్టుపక్కల అనేక పరిశ్రమలు నెలకొని ఉన్నాయన్నారు.ఈ పరిశ్రమల వల్ల కాలుష్యం కారణంగా గ్రామాల్లోని ప్రజలు తీవ్రమైనటువంటి జబ్బులతో అల్లాడిపోతున్నారన్నారు.గతంలో నాన్ ఫిషర్ మాన్ ప్యాకేజీ ద్వారా కుటుంబానికి 43,050 ఇవ్వాల్సి ఉంటే 25 వేల రూపాయలు మాత్రమే ఇచ్చారన్నారు. మిగిలిన 18,050 రూపాయలు ఇవ్వలేదన్నారు. వాటిని వెంటనే పంపిణీ చేయాలని తెలిపారు. తహశీల్దార్‌కు అనేక ద పాలుగా అర్జీలు ఇచ్చామన్నారు. అయినా అధికారులు, పాలకులు పట్టించుకోవడంలేదన్నారు.రానున్నది ఎండా కాలం, ఎన్నికల కాలం కాబట్టి మండల ప్రజానీకం ఓట్లు అధికార ప్రతిపక్షం వాళ్లకు కావాలంటే వెంటనే పెండింగ్‌లోని నాన్ ఫిషర్ మాన్ ప్యాకేజీని ప్రకటించాలని డిమాండ్ చేశారు.పరిశ్రమల వారు ఇచ్చే సిఎస్ఆర్ నిధులను కాలుష్య కోరల్లో చిక్కుకున్న గ్రామాల ప్రజలకు కుటుంబానికి 25 కేజీల బియ్యం, నెలకు 3000 రూపాయలు చొప్పున పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం నేలటూరు, మామిడిపూడి, తాళ్లపూడి గ్రామాల ప్రజలు తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం జరిగిందనీ తెలిపారు. పై డిమాండ్లన్నీ పరిష్కరించాలని తహశీల్దార్‌ను కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు నక్కా రాధయ్య, మండల కమిటీ సభ్యులు ఎన్ శ్యాంప్రసాద్, షేక్ మస్తాన్, షాసలాం సాహెబ్, పద్మమ్మ, మల్లమ్మ, యానాదయ్య, పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గడ్డం అంకయ్య

టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్
నెల్లూరు నగరంలోని ఏ డివిజన్ కు వెళ్లినా టీడీపీ, జనసేన నేతలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నా రని .. వైసీపీ నేతలు వెళ్తే ప్రజలు ఛీ దరించు కునే పరిస్థితి ఏర్పడిందని జనసేన నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు తెలిపారు. సోమవారం నగరంలోని 6వ డివిజన్లో ఆయన జనం కోసం జనసేన కార్యక్రమం, బాబు ష్యూరిటీ - భవిషత్తు గ్యారెంటీ కార్యక్రమాలు టీడీపీ నేతలు, జనసేన నేతలతో కలిసి నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందజేశారు. ప్రభుత్వ వైఫల్యాలను వారికి వివరించారు. ఈ నాలుగున్నర ఏళ్లలో వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరో రెండు నెలలు ఓపిక పట్టాలని, ప్రజా ప్రభుత్వం రాబోతుందని, వచ్చిన వెంటనే అభివద్ధి, సంక్షేమ ఫలాలు అందరికీ అందుతాయని తెలిపారు. కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి షేక్ ఆలియా, తెలుగు దేశం 6 డివిజన్ ఇంఛార్జి కొండ ప్రవీణ్ శంకర్, జనసేన నాయకులు అజయ్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

'చిచ్చులు పెట్టడంలో సోమిరెడ్డి దిట్ట'

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు
ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో రాజకీయ చిచ్చులు పెట్టి పబ్బం గడుపుకొనే విషయంలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డిది అందెవేసిన చెయ్యి అని వైసీపీ కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్ ఎద్దేవా చేశారు. కోర్టులో ఫైళ్ళ చోరీ కేసులో మం త్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పాత్ర ఏమీ లేదని సిబిఐ క్లీన్ చిట్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ సందర్భాన్ని సోమవారం పురస్కరించుకొని మండలంలోని నరుకూ రులో వైసిపి నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా శంకరయ్య గౌడ్ సోమి రెడ్డిపై విమర్శలు సంధించారు. సిబిఐ ఇచ్చిన తీ ర్పుతో తమ నాయకులు గోవ ర్ధన్ రెడ్డి కడిగిన ముత్యంగా నిర్ధారణ అయిందన్నారు. ఇక తమరు సచ్ఛీలతను నిరూపిం చుకోవాలని సోమిరె డ్డికి హితవు పలికారు. కోర్టులో ఫైల్స్ చోరీ కేసులో రెండేళ్లుగా మంత్రి కాకా ణిపై చేసిన ఆరోపణలకు ఇప్పుడు తమరు ఏం సమాధానం చెప్తా రని ప్రశ్నించారు. బురదజ ల్లేద్దాం అతనే కడు క్కుంటాడు అన్నట్లుగా మంత్రి గోవర్ధన్ రెడ్డి పై సోమిరెడ్డి చేసిన ఆరోపణల ను ఖండించా రు. మంత్రిపై సోమిరెడ్డి చేసే ఆ రోప ణలన్నీ అసత్యా లు..అబ ద్ధాలని తేలిపోయింద న్నారు. ఇప్పటికైనా తమ నాయకులు మంత్రి గోవ ర్ధన్ రెడ్డిపై విమర్శలు చేయడం చంద్రమోహన్ రెడ్డి మానుకో వాలని లేకపోతే వైసీపీ కార్య కర్తలు తగిన గుణపాఠం చెబు తారని హెచ్చ రించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి నాయకులు శంకయ్యగౌడ్

రైతుతో మాట్లాడుతున్న అధికారి

ఈ-క్రాప్ తప్పనిసరి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు
ప్రతి రైతూ ఈ క్రాపింగ్, ఈకెవైసి తప్పనిసరిగా చేసుకోవాలని ఇందుకూరుపేట డివిజన్ ఏడిఏ రాజ్ కుమార్ సూచించారు. సోమవారం ఆయన మండలంలోని నరుకూరు, పేడూరు, తోటపల్లిగూడూరు, వరిగొండ తదితర గ్రామాలలో గ్రామ వ్యవసాయ సహాయకులుఈ క్రాప్ చేసిన వరి, వేరుశనగ పొలాలను సూపర్ చెకింగ్ చేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతూ ఈ క్రాపింగ్, ఈకెవైసి చేసుకోవాలని చెప్పారు. ఈ క్రాపింగ్ చేసుకుంటే వచ్చే లాభాల గురించి రైతులకు వివరించారు. ఈ క్రాపింగ్ చేసుకుంటేనే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని తెలిపారు. అంతేకాకుండా ఈ క్రాపింగ్ చేస్తే పంట నష్టం జరిగితే ఇన్పుట్ సబ్సిడీ వస్తుందన్నారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కూడా వర్తిస్తుందని, సున్నా వడ్డీ పంట రుణాలు కూడా పొందవచ్చన్నారు. ఈ ప్రయోజనాలే కాకుండా రైతు భరోసా, పిఎం కిసాన్ వంటి పథకాలు కూడా రైతులకు వర్తిస్తాయ తెలిపారు. వరి పొలాల్లో రైతులను కలిసి విఏఏలు వరి పొలాల్లో ఈ క్రాపింగ్ చేశారా ? లేదా అని అడిగి తెలుసుకున్నారు. పరిశీలించిన వరి పొలాలు పట్టాదారు రైతులవా, లేదా కౌలు రైతులవా అని అడిగి తెలుసుకొన్నారు. పొలాలకు నీటి వసతి వివరాలను రైతుల ద్వారా తెలుసుకున్నారు. పంటలు ఏ సర్వే నెంబర్లు లో వేశారు, నాటిన విస్తీర్ణం ఎంత, ఈ క్రాప్ చేసిన విస్తీర్ణం ఎంత అని పరిశీలించారు. ఈ సూపర్ పరిశీలన కార్యక్రమంలో విఏఎలు ఎస్.డి షర్మిల, నిరీష, వినీల్, ఏఈ ఓలు ప్రసన్న, హరిబాబు, రైతులు పాల్గొన్నారు.

తహశీల్దార్ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు
తహశీల్దార్‌గా కోలగట్ల మాధవరెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. రానున్న ఎన్నికలను పురస్కరించుకొని ఇక్కడ విధులు ని ర్వహిస్తున్న తహశీల్దార్ లావణ్య ప్రకాశం జిల్లాకు బదిలీ అయ్యారు. లావణ్య స్థానంలో కావలి మండల తహశీల్దార్ మాధవరెడ్డి నియమితులయ్యారు.